క్లుప్తంగా

ప్రభుత్వ విప్‌కు సన్మానం



వేములవాడఅర్బన్: వేములవాడ మండలం రుద్రవరంకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ను కలిసి ఘనంగా సన్మానించారు. రుద్రవరంలో మధ్యమానేరు ముంపులో సబ్‌స్టేషన్ మునగగా ఇటీవల ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సబ్‌స్టేషన్‌ను మంజూరు చేయించినట్లు చెప్పారు. మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు తదితరులున్నారు.

బీజేపీలో చేరిక

బోయినపల్లి: మండలంలోని కొదురుపాక గ్రామానికి చెందిన సారంపల్లి రాజు కేంద్ర మంత్రి బండి సమక్షంలో, బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బీజేపీలో చేరారు. నియోజకవర్గ కన్వీనర్ పెరుక శ్రవణ్, ఉదారి నర్సింహాచారి, ఎడపల్లి పరశురామ్, క్యాతం తిరుపతిరెడ్డి, కొండం శ్రీనివాసరెడ్డి, రెడ్డవేని రాజు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎంఆర్‌ఎఫ్

కోనరావుపేట: పేదలకు సీఎం సహాయనిధి వరం లాంటిందని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా అన్నారు. మండలంలోని ఎగ్లాస్‌పూర్‌లో అక్కెనపల్లి శ్యామ్‌కు రూ. 30 వేలు, మంగళ్లపల్లిలో మొగిలిపాలెం మల్లవ్వకు రూ. 27వేలు, నిమ్మపల్లిలో చీకటి ని తీన్‌కు రూ.30 వేలు, దుంపెటి రవికి రూ.36 వేల విలువైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. నాయకులు గోపాల్, గొట్టె రుక్మిణీ, నర్సింహాచారి, తదితరులున్నారు.

వీర్నపల్లి: మండలకేంద్రంలో బావుసింగ్ నాయక్ తండా గ్రామశాఖ అధ్యక్షుడు భూక్య తిరుపతి ఆధ్వర్యంలో పలువురికి సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన భూక్య మురళికి రూ.22,500, రామావత్ గణేశ్‌కు రూ.45,వేలు, బట్టు సంతోష్‌కు రూ.21వేలు, భూక్య గణేశ్‌కు, రూ. 12వేలు, భూక్య మంజులకు రూ.10,500, రామావత్ గణేశ్‌కు రూ.45వేల విలువైన చెక్కులను అందజేశారు. బంజారా సంగం జిల్లా అధ్యక్షులు సురేశ్ నాయక్, బీఆర్‌ఎస్ నాయకులు రమేశ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మన గుడి- మన ప్రకృతి

ఎల్లారెడ్డిపేట: 'మన గుడి- మన ప్రకృతి' పేరిట మండలకేంద్రంలోని శ్రీవేణుగోపాల స్వామి ఆలయకమిటీ ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భక్తులు ఒక్కొక్కరు ఒక్కో మొక్క చొప్పున ఆలయ పరిసరాల్లో నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. ఆ మొక్కలు పెరిగి పూలు, పండ్లు ఇస్తే వాటినే స్వామివారి సేవకు ఉపయోగించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.

క్షీరాభిషేకం

ఇల్లంతకుంట: మండలంలోని అనంతారం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద మందకృష్ణ మాదిగ చిత్రపటానికి ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. ఎమ్మార్పీఎస్ అనంతరం గ్రామ అధ్యక్షుడు మచ్చ శ్రీనివాస్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పును హర్షిస్తూ సంబరాలు నిర్వహించినట్లు తెలిపారు. జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు లింగం, ఎమ్మార్పీఎస్ నాయకులు బాబు, మహేశ్ పాల్గొన్నారు.

దళితులను మోసం చేసిన బీఆర్‌ఎస్

వేములవాడఅర్బన్: గత పదేళ్ల పాలనలో అధికారంలో ఉన్న బీఆర్‌ఎస్ పార్టీ దళితులకు మూడెకరాలు ఇస్తామని మోసం చేసిందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కడారి రాములు అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ఇచ్చిన భూముల పట్టాలను బీఆర్‌ఎస్ ప్రభుత్వం లాక్కుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల భూములను వారికి కేటాయించాలని కోరారు. సీపీఐ నాయకులు దేవరాజు, నర్సయ్య, తదితరులున్నారు.

పరామర్శ

ముస్తాబాద్: జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు బుర్ర రాములు అనారోగ్యంతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని సిరిసిల్ల ఇన్‌చార్జి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కేకే మహేందర్‌రెడ్డితో కలిసి ఆదివారం పరామర్శించారు. ఇక్కడ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ కనమేని చక్రధర్‌రెడ్డి, డీసీసీ ప్రధాన కార్యదర్శి మిర్యాల్‌కార్ శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీలు తదితరులున్నారు.

ఆర్థికసాయం అందజేత



ముస్తాబాద్: మండలకేంద్రానికి చెందిన విజయ్ కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతూ మంచానికే పరిమితమయ్యాడు. ముస్తాబాద్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1994 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రూ.20వేలు ఆర్థికసాయంగా అందజేశారు. ఇక్కడ పూర్వ విద్యార్థులు దేవేందర్, శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, భూంపల్లి రాజు, పార్వతి శ్రీధర్, దేవేందర్‌రెడ్డి తదితరులున్నారు.

గుంతలరోడ్లపై ప్రయాణమెలా ?

- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- నిర్మాణాలకు మంజూరు కాని నిధులు
- మరమ్మతులు చేపట్టాలని డిమాండ్



ఈ ఫొటోలో కనిపిస్తున్నది మర్తనపేటలో ప్రధాన రహదారి. సిరిసిల్ల – కోనరావుపేట ప్రధాన రహదారి కావడంతో రాకపోకలు ఎక్కువగా సాగిస్తారు. మర్తనపేటలో మూడుచోట్ల పెద్ద గుంతలు ఏర్పడి, వర్షాలకు అందులో నీరు నిలవడంతో వాహనాలు అదుపు తప్పుతున్నాయి. కొత్తవారు ప్రమాదాలబారిన పడుతున్నారు. కొన్ని నెలలుగా ఈ ప్రాంతంలో ఇదే పరిస్థితి ఏర్పడుతోంది.



నాగారం - పల్లిమక్త రహదారిలో భారీ గుంతలు

కోనరావుపేట: మండలంలోని పలు గ్రామాల రహదారులు అధ్వానంగా మారాయి. వర్షాలకు రోడ్లన్నీ బురదమయంగా మారడంతో వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. మరమ్మతులు చేపట్టాలని కోరుతున్నా ఇప్పటివరకు మంజూరు కావడం లేదు. దీంతో ఆయాగ్రామాల ప్రజలు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

బురదమయంగా రోడ్లు..

మండలంలోని మర్తనపేట నుంచి వేములవాడ కమాన్ రోడ్డు దారిలో నాగారం వరకు రోడ్డు సింగిల్ రోడ్డు ఉంది. నాగారం నుంచి పల్లిమక్త వరకు సుమారు 2 కిలోమీటర్లు మట్టిరోడ్డు ఉంటుంది. పల్లిమక్త నుంచి కమాన్ వరకు డబుల్ రోడ్డు ఉంటుంది. రెండు కిలోమీటర్లు ఉన్న మట్టి రోడ్డు వర్షాలకు బురదమయంగా మారి ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ఇదే మండలంలోని రాజన్న గొల్లపల్లి వరకు మట్టిరోడ్డే ఉంది. వట్టిమల్ల నుంచి గొల్లపల్లి వరకు వెళ్లే రహదారి కేజీవీల్స్‌తో ధ్వంసమై బురదమయంగా తయారైంది. పలు గ్రామాల మధ్య రహదారులు దెబ్బతిన్నాయి.

ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తాం



మంగళ్లపల్లి గ్రామానికి రహదారి వేయాలని ఎన్నో ఏళ్లుగా విన్నవించాం. ఇప్పటివరకు మంజూరుకాలేదు. వర్షాకాలంలో రోడ్డంతా అధ్వానంగా మారుతోంది. మిగతా కాలంలో కంకరతేలి దుమ్ము లేచి ఇబ్బందులు పడుతున్నాం. ఈ విషయాన్ని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దృష్టికి తీసుకెళ్తాం.రహదారి కోసం నిధులు మంజూరు చేయాలి.

–బాదవేని బాలరాజు, మంగళ్లపల్లి

ఇబ్బంది పడుతున్నాం



మాది పల్లిమక్త గ్రామం. రోజూ నాగారం వెళ్లి వైద్య సేవలందిస్తున్నాం. పల్లిమక్తలో, నాగారంలో తారురోడ్డు ఉంది. రెండు గ్రామాల మధ్య ఉన్న మట్టిరోడ్డు అధ్వానంగా తయారైంది. వర్షాలతో గ్రామానికి వెళ్లి వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నాం. అధికారులు స్పందించి రహదారికి మరమ్మతులు చేపట్టాలి.

– నందగిరి నర్సయ్య, ప్రైవేట్ వైద్యుడు

మరమ్మతు చేయిస్తాం



మర్తనపేటలో ప్రధానరోడ్డుపై ఉన్న గుంతలు ప్రమాదకరంగా మారాయి. మరమ్మతులకు గ్రామ పంచాయతీలో నిధులు లేవు. సిరిసిల్ల–కోనరావుపేట ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వారి ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని గుంతల్లో మట్టిని పోయించాం.

– వెన్నమనేని వంశీకృష్ణ రావు
మాజీ సర్పంచ్, మర్తనపేట



వేములవాడ : పట్టణంలోని ప్రధాన రహదారులపై పశువులు ఇలా గుంపులు గుంపులుగా తిరుగుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం ఉదయం మూలవాగు బ్రిడ్జిపై ఇలా గంటల తరబడి పశువులు పడుకుని రాకపోకలకు అంతరాయం కలిగించాయి. పోలీసులు, మున్సిపల్ అధికారులు స్పందించి పశువులు రోడ్లపై తిష్ట వేయకుండా చర్యలు తీసుకోవాలి.

– మహేశ్, భక్తుడు

వాట్సప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి 'సాక్షి' కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్ : 9705346626

విద్యార్థినికి అభినందన



ఆరాధ్యను సన్మానిస్తున్న అసోసియేషన్ సభ్యులు

కోనరావుపేట: మండలంలోని జైసేవాలాల్ భుక్యారెడ్డితండాకు చెందిన లకావత్ సుదర్శన్–రజిత దంపతుల కూతురు ఆరాధ్య అండర్–14లో రాష్ట్రస్థాయిలో స్పోర్ట్స్‌కు ఎంపికైనట్లు వాలీబాల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు. వాలీబాల్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన ఆరాధ్య సరూర్‌నగర్ (హైద్రాబాద్)లోని స్పోర్ట్స్ స్కూల్‌లో సీటు సాధించింది. అండర్–14 విభాగంలో రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ పాఠశాలలో స్పోర్ట్స్‌తో పాటు ఇంటర్ వరకు ఉచిత విద్య అందుతుందన్నారు. ఆరాధ్యను జిల్లా యువజన క్రీడాధికారి అజ్మీరా రాందాస్, టీఎస్‌టీటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శర్మన్ నాయక్, క్రీడాసంఘం సభ్యులు లక్ష్మణ్, మాజీ సర్పంచ్ లకావత్ ప్రమీల–తిరుపతి, యూత్ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు.

వేములవాడ సమాచారం



వేములవాడ శ్రీరాజరాజేశ్వర స్వామి సన్నిధిలో శ్రావణమాసం సందర్భంగా ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. సాయంత్రం వరకు వసతి గదుల సమాచారం.

కాంప్లెక్స్ పేరు	ఖాళీల సంఖ్య	అద్దె రూ.
అమ్మవారి కాంప్లెక్స్	0	1,680
భీమేశ్వర సదన్ ఏసీ	0	1,344
భీమేశ్వర సదన్ సూట్స్	0	1,680
భీమేశ్వర గెస్ట్‌హౌస్	0	2,800
నందీశ్వర కాంప్లెక్స్ ఏసీ	0	1,008
నందీశ్వర్ నాన్‌ఏసీ	0	560
నందీశ్వర సూట్స్	0	2,800
లక్ష్మీగణపతి కాంప్లెక్స్	0	448
పార్వతీపురం స్పెషల్	0	672
పార్వతీపురం సాధారణ	0	336

– వేములవాడ

విజయోత్సవ ర్యాలీకి తరలిరావాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

వేములవాడఅర్బన్: వేములవాడ రూరల్ మండలం వెంకటంపల్లి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు ఆదివారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13న మందకృష్ణ మాదిగ ఢిల్లీ నుంచి వస్తున్నందున విజయోత్సవ ర్యాలీగా స్వాగతం పలికేందుకు జిల్లా నుంచి మాదిగ ఉపకులాల ప్రజలు వేలాది సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలోఎంఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండా థామస్, ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ భిక్షపతి, రాష్ట్ర నా యకులు ఆవునూరి ప్రభాకర్, చంద్రమౌళి, మేకల బాబు, లక్ష్మణ్, నారాయణ తదితరులు ఉన్నారు.

తంగళ్లపల్లి: ఈనెల 13న ఢిల్లీనుంచి హైదరాబాద్‌కు వస్తున్న మందకృష్ణ మాదిగకు ఘనస్వాగతం పలకాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు బొల్లారం చంద్రమౌళి పిలుపునిచ్చారు. ఆదివారం మండలంలోని అంకిరెడ్డిపల్లెలో ఆయన మాట్లాడారు. ఊరూరా డప్పుచప్పుళ్లతో తరలిరావాలని పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు ఖానాపురం లక్ష్మణ్, కోఆర్డినేటర్ కమలాకర్, నాయకులు కనకరాజు, దేవయ్య, సురేశ్, రమేశ్, అంజయ్య, శేఖర్, లక్ష్మణ్, బాలకిషన్, శంకరయ్య, లింగయ్య, కుమార్ పాల్గొన్నారు.

నిధులు మంజూరుచేయాలి

బోయినపల్లి: మండలంలోని 23 గ్రామాల్లో హైమాస్ట్ లైట్ల ఏర్పాటుకు నిధులు మంజూరుచేయాలని కోరుతూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు వినతిపత్రం అందించినట్లు బీజేపీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్‌రెడ్డి ఆదివారం తెలిపారు. దీనికి కేంద్రమంత్రి సంజయ్‌కుమార్ సానుకూలంగా స్పందించినట్లు రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆయనవెంట మండల బీజేపీ నాయకులు ఉన్నారు.

విగ్రహావిష్కరణ



ఇల్లంతకుంట: మండలంలోని గాలిపెల్లి గ్రామ మాజీ సర్పంచ్, లింగారెడ్డి విగ్రహాన్ని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆదివారం ఆవిష్కరించారు. లింగారెడ్డి కుమారులు హరికృష్ణ రెడ్డి, దామోదర్ రెడ్డి రూ.2 లక్షలతో తమ తండ్రి విగ్రహాన్ని తయారు చేయించారు. మాజీ ఎంపీపీ గుడిసి ఐలయ్య యాదవ్, గాలిపెల్లి ప్యాక్స్ చైర్మన్ అనంత రెడ్డి, ఇల్లంతకుంట సెస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి, మాధవరెడ్డి, అంతగిరి వినయ్ కుమార్ ,ఒగ్గు రమేశ్, బాలపోచయ్య తదితరులు పాల్గొన్నారు.

రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలి



మాట్లాడుతున్న మృత్యుంజయం

ఎల్లారెడ్డిపేట: బీఆర్‌ఎస్ నాయకులు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని కాంగ్రెస్ పార్లమెంట్ ఎన్నికల కో కన్వీనర్ మాజీ ఎమ్మెల్యే కటకం మృత్యుంజయం అన్నారు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం సబ్బండ వర్గాలు ఉద్యమాలు చేశాయని, కేవలం కల్వకుంట్ల కుటుంబం మాత్రమే బాగుపడిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటనతో బడా కంపెనీలు హైదరాబాద్‌కు వస్తున్నాయని, వేలాది మందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారన్నారు. రుణమాఫీ కాని రైతులు తమ వివరాలను వ్యవసాయ అధికారులకు ఇవ్వాలన్నారు. సమావేశంలో బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సద్ది లక్ష్మారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు శేక్ గౌస్, మర్రి శ్రీనివాస్‌రెడ్డి, రాములు తదితరులున్నారు.

నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు

ఎల్లారెడ్డిపేట: మండలంలోని రాగట్లపల్లి క్రాస్‌రోడ్ వద్ద పోలీసులు ఆదివారం రాత్రి వాహన తనిఖీలు చేపట్టారు. మద్యంతాగి వాహనాలు నడుపుతున్న నలుగురిపై డ్రంకెన్ డ్రైవ్ కేసు నమోదు చేశారు. ఎస్సై రమాకాంత్ మాట్లాడుతూ వాహనదారులు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని సూచించారు. సరైన ధ్రువపత్రాలను వెంట ఉంచుకోవాలని సూచించారు. నంబర్ ప్లేట్ లేని వాహనాలపై ప్రయాణాలు చేస్తే వాహనాలను సీజ్ చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇచ్చే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఏఎస్సై కిషన్‌రావు, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ఇల్లంతకుంట: మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో 1982 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం వైశ్యభవన్ ఫంక్షన్‌హాల్‌లో జరిగింది. పాఠశాలలో చదివిన జ్ఞాపకాలను నెమరువేసుకొని ఒకరికొకరు యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. సిరిసిల్ల ఎంఈవో దూస రఘుపతి, ఉపాధ్యాయులు నరసింహారెడ్డి, దుర్గారెడ్డి ,మాజీ సర్పంచ్ సారనారాయణ, కొయ్యడ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మక్క చేనుకు ముంపు ముప్పు

- గింజపట్టని పచ్చికంకుల విక్రయం
- మిడ్‌మానేరులోకి చేరుతున్న నీరు
- మునుగుతున్న పంటలు



సిరిసిల్ల కోర్టు ముందు పచ్చికంకులు విక్రయిస్తున్న బోయినపల్లి వాసులు

సిరిసిల్ల: అది సిరిసిల్ల కోర్టు ప్రాంతం.. ఇంకా గింజలు కూడా గట్టిపడని కంకులను ఆటోలో తెచ్చి విక్రయిస్తున్నారు. అదీ కూడా రూ.50కే ఎనిమిది కంకులు ఇస్తున్నారు. అటువైపు వెళ్లేవారు.. గిదేందయ్యా గింత లేత కంకులు తెచ్చి అమ్ముతున్నారని ప్రశ్నిస్తున్నారు. 'అదేం లేదమ్మా.. గోదావరి నీళ్లు ఎత్తిపోస్తుండడంతో మధ్యమానేరు నిండుతోంది.. ఇంకో రెండు రోజులైతే... మేం గుత్తకు పట్టుకున్న మక్క చేను మునిగిపోతుంది' అంటూ కంకులు అమ్మేవాళ్లు సమాధానమిచ్చారు. జిల్లాలోని మధ్యమానేరు జలాశయం సామర్థ్యం 27.5 టీఎంసీలు కాగా.. ఆదివారం ఉదయం వరకు 16.88 టీఎంసీల నీరు చేరింది.

ఆశలు మునిగి తేలాయి

బోయినపల్లి మండలం కొదురుపాకకు చెందిన రవీందర్‌రెడ్డి అనే రైతు తన ఎకరం పొలం (పరిహారం పొందిన ఆ భూమి గతంలో ముంపునకు గురై.. మళ్లీ తేలిన భూమి)లో ఐదు నెలల కిందట మక్క చేను వేశాడు. ఆ మక్క చేనును బోయినపల్లి మండల కేంద్రానికి చెందిన బొజ్జ నరేందర్, బొజ్జ శ్రీనివాస్, శేఖర్, శివలకు రూ.40వేలకు గుత్తకు ఇచ్చాడు. మక్కచేనును గుత్తకు పట్టుకున్న ఆ నలుగురు మక్క కంకులను పచ్చిగానే విక్రయించేందుకు సిద్ధమయ్యారు. కానీ పక్షం రోజుల ముందే మధ్యమానేరులోకి గోదావరి జలాలు రావడంతో మోకాలు లోతు నీటిలోనే చేనులోకి వెళ్లి కంకులు తెంపుకొని సిరిసిల్లలో విక్రయిస్తున్నారు. ఇది మధ్యమానేరు ముంపు తెచ్చిన ముప్పు అని.. ఇంకో 15 రోజులు ఆగితే.. కంకులు ఎదిగి మంచి ధర వచ్చేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రతి ఇంటిపై జెండా ఎగురవేయాలి



తంగళ్లపల్లి: మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

ముస్తాబాద్: ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ ఆధ్వర్యంలో చేపట్టిన హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని దిశ కమిటీ సభ్యుడు చిట్నేని శ్రీనివాస్‌రావు కోరారు. గూడెం గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. ఆగస్టు 15న ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని కోరారు. ఇక్కడ నాయకులు పరకాల రాజు, బెదుర ప్రశాంత్, దుంపలపల్లి అజయ్, కుంట రవి, పెంటం నరేశ్, శశి, వెంకన్న, శంకర్, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

తంగళ్లపల్లి: బీజేపీ మండల అధ్యక్షుడు వెన్నమనేని శ్రీధర్ రావు ఆధ్వర్యంలో మండలకేంద్రంలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. అంబేడ్కర్, మహాత్మా గాంధీ, చాకలి ఐలమ్మ విగ్రహాలను శుద్ధిచేసి పూలమాలలు వేశారు. ఎస్సీమోర్చా మండల అధ్యక్షుడు సిలివేరి ప్రశాంత్, మహిళా అధ్యక్షురాలు కోడం భవిత, బీజేవైఎం అధ్యక్షుడు కోసిని వినయ్, నాయకులు రెడ్డిమల్ల ఆశీర్వాద్, కన్నె అరుణ్, చర్లపల్లి రవి, నాగుల శ్రీనివాస్, బ్రహ్మచారి, నక్క అశోక్, బొల్లం భాస్కర్ గౌడ్, రెడ్డిమల్ల సుధీర్, క్యాతం నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వీర్నపల్లి: బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షుడు బండారి మహేశ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో అంబేడ్కర్, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను శుద్ధిచేసి పూలమాలలు వేశారు. బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి పిట్ల నాగరాజు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య రమేశ్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షుడు ప్రకాశ్‌నాయక్, దిశ కమిటీ భట్టు పీర్య, వెంకటేశ్, గోవర్ధన్, రజనికాంత్, ఎ. శివకుమార్, శేఖర్, విజయ్, రాజు, రమేశ్, పాల్గొన్నారు.

శిథిలావస్థలో పీహెచ్‌సీ కేంద్రం

- వర్షం పడితే గోడలకు విద్యుత్ షాక్
- ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మూడేళ్లుగా నిలిచిన ప్రసూతి సేవలు



ఇల్లంతకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

ఇల్లంతకుంట: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం శిథిలావస్థకు చేరింది. రెండెకరాల విస్తీర్ణంలో 1971 సంవత్సరంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని నిర్మించారు. ఆస్పత్రి భవనంలోని ల్యాబ్, ఫార్మసిస్ట్ గది, పేషెంట్స్ వెయిటింగ్ గదితోపాటు ఇతర గదులన్నీ శిథిలావస్థకు చేరుకున్నాయి. గదుల్లో పై పెచ్చులూడుతున్నాయని, వర్షం పడితే ఆస్పత్రిలోని గదులన్నీ ఉరుస్తుండటంతో ఇబ్బంది పడుతున్నాట్లు వైద్యసిబ్బంది వాపోతున్నారు. వర్షం కురిసినప్పుడల్లా తడిసిన గోడలకు విద్యుత్ షాక్ వస్తుందని సిబ్బంది తెలుపుతున్నారు. ఓపీ క్యాజువాలిటీ గదిలోని పైపెచ్చు ఊడిపడగా రోగులు ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని తెలిపారు. ఆస్పత్రి ఆవరణలో నిర్మించిన ప్రహరీ ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది.

సిబ్బంది కొరత

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ఇద్దరు వైద్యులు ఉండాల్సి ఉండగా ఒక్కరే విధులు నిర్వర్తిస్తున్నారు. మరో పోస్ట్ ఖాళీగా ఉంది. ల్యాబ్ టెక్నీషియన్ పోస్ట్, రెండు స్టాఫ్ నర్సు పోస్టులు కూడా ఖాళీగా ఉన్నాయి. దవాఖానలో ఉన్న ఇద్దరు అ టెండర్లు డిప్యూటేషన్ పై జిల్లా ఆస్పత్రిలో పని చేస్తున్నారు.

మూడేళ్లుగా సేవలు నిలిపివేశాం



ఆస్పత్రిలో గదులు కూలే స్థితిలో ఉండటంతో మూడేళ్లుగా ప్రసూతి సేవలు నిలిపివేశాం. గర్భిణులు డెలివరీ కోసం ఇక్కడి ఆస్పత్రికి వస్తే 108 లో సిరిసిల్ల ఆస్పత్రికి తరలిస్తున్నాం. దగ్గు, జలుబు, ఇతర మందుల కొరత ఉంది. దీంతో బయట మెడికల్ షాపుల్లో కొనుక్కోవాలని సూచిస్తున్నాం.

– శరణ్యరాజ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, వైద్యాధికారి

ఉచిత వైద్యశిబిరం

సిరిసిల్లఅర్బన్: పట్టణంలోని అంబికానగర్‌లో వేముల సురేశ్ ఆధ్వర్యంలో శ్రీవర్ష కంటి దవాఖాన వేములవాడ సౌజన్యంతో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో అనంద్, అనిల్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.